Sakshi D1-06/12/17.

# సన్మానం



ఎన్వీఎస్ రెడ్డిని సత్కరిస్తున్న బీపీ ఆచార్య

మెట్రోరైలు ప్రాజెక్టు విజయవంతమైన సందర్భంగా హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్ హెచ్ఆర్డీ) డైరెక్టర్ బీపీ ఆచార్య జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. వాటిని అధిగమించి ప్రాజెక్టును విజయవంతం చేయడంలో ఎంతో కష్టం దాగి ఉందన్నారు. సవాళ్లను అధిగమించినప్పుడే ఫలితం వస్తుందని ఇక్కడ శిక్షణ పొందుతున్న అధికారులకు ఉద్బోధించారు. – బంజారాహిల్స్